## పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న బలగాలు

ఖానాపూర్ టౌన్/ పెంబి/ దస్తురాబాద్/కుంటాల, నవం బర్ 27: ఖానాపూర్ పట్టణంతో పెంబి మండలంలోని పెం బి, మందపల్లి, నాగాపూర్, దస్తురాబాద్ మండలంలోని మున్యా ల, గొడిసేర్యాల, బుట్టాపూర్, మల్లాపూర్, దస్తురా బాద్ గ్రామాల్లో, కుంటాల మండలంలోని కుంటాల, ఓలా, సూర్యాపూర్, అంబకంటి తదితర గ్రామాల్లో పోలీసు బ లగాలు కవాతు నిర్వహించాయి. ఖానాపూర్‌లో సీఐ దు బ్బెట శ్రీను, పెంబి మండలంలో ఎస్ఐ రజినీకాంత్, దస్తు రాబాద్ మండలంలో దస్తురాబాద్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, బీఎస్ఎఫ్ ఎస్ఐ కుల్దీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగంచుకునేందుకు ఈ కవా తు నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఖానా పూర్‌లో ఎస్ఐ లింబాద్రి, కుంటాలలో ఎస్ఐ హన్మాండ్లు సాయుధ కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## అంబులెన్సులో ప్రసవం

బాసర, నవంబరు 27 : మండలంలోని టాక్లీ గ్రామానికి చెందిన సరస్వతీ అంబులెన్సులో ప్రసవించి మగబిడ్డకు జన్మనిచ్చింది. సరస్వతీకి సోమవారం ఉదయం పురిటి నొప్పులు రాగా, కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. మార్గమధ్యంలో తరోడా వద్ద నొప్పులు అధికం అవ్వడంతో అంబులెన్స్‌ను ఆపి డెలివరీ నిర్వహించగా, పండంటి మగ బిడ్డకు జన్మ నిచ్చిందని సిబ్బంది తెలిపారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు చెప్పారు. వారిని భైంసా ఏరియా దవాఖాకు తరలించామన్నారు.

## మతోన్మాద బీజేపీని ఓడించండి



మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్ రూరల్, నవంబర్ 27: ఖానాపూర్ నియోజక వర్గంలో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం నాయకులు దుర్గం నూతన్‌కుమార్, నాగెల్లి నర్సయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని తర్లపాడు గ్రామంలో సోమవారం సీపీఎం నాయకులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని ఓడించే పార్టీలకు, అభివృద్ధికి పాటుపడే పార్టీలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాకూరి తిరుపతి. సుంచుల నారయణ, తొడిశం శంభు, తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

భైంసా, నవంబర్, 27 : పట్టణంలోని భట్టిగల్లికి చెందిన గడపాలే రాందాస్ (36) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం రాందాస్ స్థానికంగా కూలీ పనులు చేస్తుండగా దాదాపు రెండేళ్ల కిందట పిల్లలతో కలిసి భార్య వదిలి వెళ్ల డంతో ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహ త్య చేసుకున్నాడు. సోమవారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యు లు పోలీసులకు సమాచారమివ్వగా, వారు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం పోస్టు మార్టం కోసం ఏరియా దవాఖానకు తరలించారు. రాందాస్ సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ ఆమోస్ తెలిపారు.

# బూటకపు హామీలు నమ్మొద్దు

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అభివృద్ధి కనుమరుగు
- ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి జీ విఠల్ రెడ్డి



కుభీర్: ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి ప్రచారానికి దారి పొడవునా నీరాజనం పలుకుతున్న జనం

భైంసాటౌన్, నవంబర్ 27: కాంగ్రెస్, బీజేపీ నాయకుల బూటకపు హామీలను నమ్మొద్దని ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇలేగాంలో సోమవారం బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి, కిరణ్ కొమ్రెవార్‌తో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల పాలనలో సాధించిన ప్రగతిని తిరిగి కనుమరుగు చేయడానికే కాంగ్రెస్, బీజేపీలు చూస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన ప్రగతి, రైతుల జీవన విధానం కాంగ్రెస్, బీజేపీలకు నచ్చకనే మోసపూరిత హామీలు ఇస్తున్నాయని, వారికి ఓటు వేస్తే అభివృద్ధి కనుమరుగవుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పడ్డ కష్టాలు మరువలేనివని గుర్తుచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముత్యం, మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, సర్పంచ్‌లు ప్రసాద్ పటేల్, దుప్పె గణేశ్, శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి శ్రీనివాస్, ఎంపీటీసీ మాణిక్, నాయకులు రాంకుమార్, మధుసూదన్ రెడ్డి, సచిన్ పటేల్, సంజీవ్ పాటిల్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, మారుతి, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌ను కంచికి పంపాలి..

కుభీర్, నవంబర్ 27: రైతు బంధు నగదును జమ కాకుండా అడ్డుపడిన కాంగ్రెస్‌ను ఈఎన్నికల్లో కంచికి పంపాలని ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డిగారి విఠల్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని పార్డి (బీ) గ్రామాల్లో ఆయన సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ఆయనకు వందలాది మంది మహిళలు తిలకం దిద్ది మంగళ హారతులతో గ్రామంలోకి స్వాగతం పలికారు. వివేకానంద చౌక్ నుంచి కుభీర్‌లోని బస్టాండ్ వరకు వేలాది మంది జనాలు ఆయన వెంట తరలివచ్చారు. విఠల్‌రెడ్డి అభిమానులు, పార్టీ శ్రేణులు రోడ్డు గుండా కిక్కిరిసిపోయారు. గులాబీ జెండాలతో కుభీర్ జాతరను తలపించింది. బ్యాండు మేళాలు, డీజే పాటల మధ్య కార్యకర్తలు నృత్యాలు చేస్తూ రథం ముందు నడిచారు. పథకాలు, మ్యానిఫెస్టోను వివరించగా, కార్యకర్తలు, అభిమానులు చప్పట్లతో ప్రతిస్పందించారు. కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటేనని స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోమారు ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, స్థానిక సర్పంచ్ పానాజీ మీరా విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, నాయకులు తూం రాజేశ్వర్, శంకర్ చౌహాన్, కందూర్ సంతోష్, పుప్పాల పీరాజీ, రహూఫ్, డాక్టర్ పెంటాజీ, సంజయ్ చౌహాన్, బాబు సర్పంచ్, గడ్డం సంజీవ్, గోనె కళ్యాణ్, రాజన్న, గంధం పోశెట్టి, వేలాది మంది పాల్గొన్నారు.

### పల్సి గ్రామంలో..

మండలంలోని పల్సి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుబ్రె రాజన్న, సూర్యవంపీ భోజరాం, బీఆర్ఎస్ నాయకులు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ద్రమేశ్, రాములు, ఆనంద్, పాల్గొన్నారు

### ఇంటింటికీ..

భైంసా, నవంబర్, 27 : ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని భట్టిగల్లిలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటేసి విఠల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇందులో బీఆర్ఎస్ నాయకులు మురళీగౌడ్, విలాస్ గాదేవార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తోట రాము, యశ్వంత్ బన్సోడే, శీను, భోజరాం, తదితరులు ఉన్నారు.

### మైనార్టీ నాయకుల ప్రచారం



భైంసా టౌన్: మాట్లాడుతున్న రమాదేవి

పట్టణంలోని పలు ఏరియాల్లో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. దుకాణాల్లో తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఐకాన్ యూత్ సభ్యు లు అబ్దుల్ వాసే, జావీద్, రహమాన్, సాయినాథ్, అబ్దుల్ బరీ, అజార్, షేక్ అప్సర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ అహద్ తదితరులున్నారు.

### కుంటాల మండలంలో..

కుంటాల, నవంబర్, 27 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నమునా ఈవీఎం చూపిస్తూ ఓటును అభ్యర్థించారు. పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల మేనిఫెస్టోను ప్రతి ఇంటికి అందిస్తూ ప్రచారం కొనసాగించారు. ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని స్పందన అద్భుతంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు.

### మొదటి గుర్తు కారుది..

దస్తురాబాద్,నవంబర్ 27: మండలంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. నమూనా మిషన్ పట్టుకొని మొదటి గుర్తు కారుదే అని చూపిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని సోమవారం అభ్యర్థించారు. కాగా మండలంలోని దేవునిగూడెంలో మండల ఇన్‌చార్జి శ్రీశైలం యాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. క్షేత్ర స్థా యిలో మరింత ప్రచారం చేసి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పేర్కొన్నారు. కాగా మున్యాల గ్రామ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల మద్దతు

ఖానాపూర్, నవంబర్ 27: దివ్యాంగులకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌కు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఖానాపూర్ దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం సంఘం అధ్యక్షుడు సాజిద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నాలుగు వేల మంది దివ్యాంగులు ఉన్నారని, అందరూ కుడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌కు మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రహీమ్, జహీర్, చాంద్‌పాషా, జావిద్, అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

### విస్తృత ప్రచారం

ఖానాపూర్ పట్టణంలోని 2, 3, 5 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ కరపే శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాజీనగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి, భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు జన్నారపు శంకర్, కారింగుల సుమన్, పరిమి సురేశ్, నాయకులు పాల్గొన్నారు.



భైంసా: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖానాపూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు